


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 10 ఆగష్టు 2025


### గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు

# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు

- ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి.
- ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి.
- సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



**మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి....**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి



కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక

మిగతా 2 లో..

### సోదర భావానికి ప్రతీక

# రాఖీ పండుగ

ఎల్లకాలం తోడునీడగా నిలిచేది సోదర, సోదరీమణుల బంధం రాఖీ
ప్రేమ, ఆప్యాయతలు పంచుకునే ప్రేమబంధం.
శ్రావణ మాస పౌర్ణమి రోజు జరుపుకునే ఈ పండుగ రాఖీ
టేక్మాల్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాఖీ పండుగలో పాల్గొన్న కలెక్టర్



**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్..**

కలెక్టర్ రాహుల్ రాజ్....సోదర భావానికి ప్రతీక గా రాఖీ పండగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం టేక్మాల్ మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో..

### ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన

# మంత్రి దామోదర రాజనర్సింహ

**రేగోడు మేజర్ న్యూస్:**

◆ వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు రాఖీలు కట్టిన మహిళలు



మిగతా 2 లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కార్పొరేటర్ పుష్పా నగేష్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ రాఖీ పౌర్ణమి సందర్భంగా. శ్రీ. గౌ!ఏ.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు ,



# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ



(మొదటి పేజీ తరువాయి..)

వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మండల కేంద్రమైన రేగోడులో శనివారం పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని నాయకులకు అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని అన్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కులకర్ణి బ్రదర్స్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు ల మాతృమూర్తికి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు రాఖీ పండగ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ కు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి పండగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసిలు యాదగిరి,రాజేందర్ పాటిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా,భద్ర రెడ్డి,ఫాజిల్, నాయకులు మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్,మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సింలు,ఎస్టీ జిల్లా నాయకులు పిర్యా నాయక్,శంకరప్ప, చిద్రే కృష్ణ, ప్రదీప్ పాటిల్, కృష్ణమూర్తి యాదవ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జార్జియా నుంచి భారతదేశం కి వచ్చి రాఖీ కట్టిన సోదరి

**జిన్నారం మేజర్ న్యూస్:**



భారతదేశంలో ఉన్న తన సోదరులకు రాఖీ కట్టేందుకు ఓ సోదరి జార్జియా దేశం నుంచి భారతదేశం కి వచ్చింది. జిన్నారం మున్సిపాలిటీకి చెందిన సార బాబూలాల్ మనవరాలు సార సంజన జార్జియా దేశంలో ఎంబిబిఎస్ చదువుతోంది. కాగా శనివారం రక్షాబంధన్ వేడుకల సందర్భంగా తన సోదరులను ఆత్మీయంగా కలుసుకుంది. ప్రేమతో రాఖీలు కట్టి రక్షాబంధన్ పండుగను సంతోషంగా జరుపుకుంది. రక్షాబంధన్ కోసమే భారతదేశం కు రావడం జరిగిందని తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.తమ చెల్లి భారతదేశం కు వచ్చి పండుగ వేళ కుటుంబ సభ్యుల మధ్యన రాఖీ కట్టడం తమ ఆనందాలకు  అవధులు లేవని ఆ సోదరులు పేర్కొన్నారు. రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటిన తమ చెల్లికి ఆ సోదరులు ప్రేమతో విలువైన బహుమతులతో పాటు ఆశీస్సులు అందించారు.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండగ

(మొదటి పేజీ తరువాయి..)



నిలుస్తుందని అన్నారు.ఇది సాధారణంగా సోదరీమణులు తమ సోదరులైన అధికారులకు రాఖీ కట్టి, వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు.ఇది సమాజంలో సోదరభావం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. అని చెప్పారు

# రైతు భీమా నమోదుకు చివరి తేదీ ఆగస్టు 13

## మండల వ్యవసాయ అధికారి రమేష్ వెల్లడి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

రైతు బీమా నమోదుకు ఈనెల 13వ తారీకు వరకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసుగల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోగలరని సదాశివపేట మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.  అర్హత గల రైతులు తప్పనిసరిగా ఒరిజినల్ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు బీమా అప్లికేషన్ ఫారం జత చేసి రైతులు ప్రత్యక్షంగా హాజరై సంబంధిత కార్యాలయం లో సంప్రదించగలరని తెలిపారు.

# జిన్నారంలో వృక్షాబంధన్

## చెట్టుకు రాఖీ కట్టి వినూత్న రీతిలో రక్షాబంధన్ వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని అందరికీ తెలుసు. అయినా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే చెట్లను మనిషి అభివృద్ధి పేరిట నరికేస్తున్నారు. అందుకే ప్రకృతి ప్రకోనికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జిన్నారం మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సార రాజు కూతురు సార సంజన పర్యావరణ ప్రాధాన్యతను చాటుతూ వృక్షా బంధన్ పేరుతో వినూత్న రీతిలో ఇంటి ఆవరణలో గల చెట్టుకు రాఖీ కట్టి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎంబిబిఎస్ విద్యార్థిని సంజన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు వృక్షాలే కీలకమని... వృక్షాబంధన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని చెట్లకు రాఖీలు కట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ వాసులు విద్యార్థిని సంజన ఆలోచనను అభినందించారు.



# 20న బీఆర్ఎస్ బీసీ గర్జన విజయవంతం చేయండి

## బీసీలు ఐక్యంగా ఉండి ప్రభుత్వాన్ని గద్దించాలి - ఢిల్లీలో రేవంత్ రెడ్డి ధర్నా ఒక నాటకం..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేస్తున్న ధర్నా ఒక నాటకమని, బీసీలు అంతా ఏకమై రెడ్డి రావుల పాలన అంతం చేయాలని బీఆర్ఎస్ బీసీ సంఘం నాయకులు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నమిలి భాస్కరాచారి, కొంగరి రాజయ్యలు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కొట్లాడుతున్నది రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయనీకేనని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట తప్పిందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు వచ్చే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నాడు తెలంగాణ ఉద్యమం కోసం దుబ్బాక నుండే జరిగిందని, నేడు బీసీ రిజర్వేషన్ కోసం జరిగే ఉద్యమం కూడా దుబ్బాక నుండి మొదలవుతుందన్నారు. ఉద్యమాలకు పురిటి గడ్డ దుబ్బాక అని గుర్తు చేశారు. బీసీలంతా ఐక్యతతో ఉండి 42 శాతం రిజర్వేషన్ కల్పనకు పార్టీలకు అతీతంగా ఉద్యమాలు చేయాలని అన్నారు. బీసీలు అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గద్దెదించాలని వారన్నారు. ఈనెల 20న బిఆర్ఎస్ బీసీ గర్జన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బీసీ గర్జనను విజయవంతం చేయాలని అన్నారు. బీసీలను అన్యాయం చేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాస్ బీఆర్ఎస్ బీసీ సంఘం నాయకులు అబ్బుల రాజలింగం, బండి రాజు పల్లె వంశీకృష్ణ బాలరాజు దేవరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ శాఖ అధికారి గణేష్

**కొండాపూర్ మెజర్ న్యూస్**



రైతుబీమా కోసం తేది 05.06.2025 నాటికి రిజిస్ట్రిటేషన్ అయిన వారి డేటా భూభారతి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందింది. కావున మీ వయస్సు 18-59 (14.08.1966 - 14.08.2007) సంవత్సరాల మధ్య ఉన్నట్లైతే ఆగస్టు 13వ తేది లోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతుబీమాకి దరఖాస్తు చేసుకోగలరు..

దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు:- 1. రైతుబీమా దరఖాస్తు ఫారం, 2.పట్టాపాస్ బుక్ జిరాక్స్, 3. ఆధార్ కార్డ్ జిరాక్స్, 4. నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) గారిని సంప్రదించి రైతుబీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరు. రైతుబీమాలో తప్పుల సవరణకు ఈ నెల 12 వరకు అవకాశం కలదు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.

# ఘనంగా రాఖీ పౌరమి

## సాంస్కృతిక సాంప్రదాయ అప్యాయతకు అనురాగం





**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**
అన్న చెల్లెలు అనుబంధం... జన్మ జన్మల సంబంధం... జాబిలమ్మాకిది జన్మదినం కోటి తారలకి కోలాహలం.. గోరింట పండుగా మా ఇంటి పండుగ... అనేదే అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ళ అనుబంధం.. ఈ భారత దేశం సాంస్కృతి సంప్రదాయం అని చెప్పవచ్చు. కలిసి పుట్టిన వారు మాత్రమే అన్నాచెల్లెల్లు కాదు ఆప్యాయంగా అన్నా, చెల్లి అని పిలుచుకునే ప్రతి ఒక్కరూ అన్నా చెల్లేలుగా సోదర సోదరీమణులుగా భావించుకునే సాంస్కృతి అన్న చెల్లెలు, అక్కదమ్ముళ్ల ఆప్యాయత, అనురాగాలకు చిహ్నాం ఈ రాఖీ పండుగ, రక్షన్ బంధన్ అంటే రెండు గొప్ప బంధాల మద్య వారధి. అలాంటి గొప్ప బంధాలకు, బందుత్వాలకు సోదరి సోదరీమణులు మంచి స్నేహం. అలకలు, పోట్లాటలు, బుజ్జగింపులు, ఊరడింపులు, ఎన్నోనో అద్భుతాలు అన్నా చెల్లి, అక్క తమ్ముడు, బందంలో ఏళ్లు గడిచిన చెదరని బంధం ఈ రాఖీ పౌరమి బంధం చెప్పవచ్చు. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్, జహీరాబాద్, న్యాల్కల్, మొగుడంపల్లి ఝరాసంగం మండలాల్లో రాఖీ పౌరమి పండుగను పురస్కారించుకొని మహిళలు తమ పుట్టింటికి వెళ్లి అన్నదమ్ముళ్ళకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అంగరంగ వైభవంగా రాఖీ పౌరమి పండుగను ఘనంగా జరుపు కున్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే పల్లాను కలిసిన మాజీ ఎంపీపీ దంపతులు.....

**మద్దూరు/మేజర్ న్యూస్...**



మాజీ మంత్రి హరీష్ రావు,జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి లను హైదరాబాదులోని తమ నివాసంలో మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, నర్సాయపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బద్దిపడగ లలితా కృష్ణారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాయపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిపిఐ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

రాఖీ పండుగ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్,షఫీ లకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు బూజమ్మ గారు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగాలకు పెట్టింది పేరు రాఖీ పండగ ఈ పండుగ అందరికీ మంచి జరగాలని సుఖశాంతులతో ఉండాలని అందరూ సమాజంలొ అన్నదమ్ముల వలె కలిసి మెలసి మెలగాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడలని కొరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి ముస్తఫా పూలమ్మ బిపాషా .గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జంజిరాల పౌర్ణమి వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



జంజిరాల పౌర్ణమిని పురస్కరించుకొని సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో పద్మశాలీల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి చందనోత్సవం, మార్కండేయ స్వామి పల్లకి సేవతో పాటు భజనలు చేస్తూ గ్రామంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవనంలో జంజిరాల ధారణ తో పాటు రాఖి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

నిరు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దుబ్బాక, మిర్ దొడ్డి అక్బర్ పేట భూంపల్లి, మండలాలకు చెందిన లబ్ధిదారులకు దుబ్బాక సి ఎస్ అర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన 41 మంది లబ్ధిదారులకు రూ. 12.లక్షల 55 వేల 500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సహాయ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు.



## యూట్యూబ్ ఛానల్ చరణ్ టీవీ పై మైనార్టీ సభ్యులు

# మెదక్ డిఎస్పీకి ఫిర్యాదు

**యూట్యూబ్ ఛానల్ పేరుతో బలవంతపు వసూళ్లు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఆఫీస్ మొల్ సాబ్**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ డిఎస్పీ కార్యాలయంలో ముస్లింల పేరు మీద అనుచిత పదజాలం వాడిన చరణ్ టీవీ యూట్యూబ్ ఛానల్ లింగం గౌడ్ పై ఫిర్యాదు చేసిన మెదక్ మైనార్టీ సభ్యులు శనివారం నాడు మెదక్ డిఎస్పి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. కౌడిపల్లి కి చెందిన, లింగం గౌడ్ యూట్యూబ్ ఛానల్ పేరుతో బలవంతపు వసూళ్లు పాల్పడుతూ అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈయన, ఒకరితో ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు ముస్లింల పేరు మీద అనుచిత పదజాలం వాడడమే కాకుండా ముస్లింలను దూషించారు.అదేవిధంగా, మాజీ మంత్రి మరియు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ పై కూడా అనుచిత పదజాలం వాడారు. దీని వలన మా మత భావాలను కృంగదీసే విధంగా ఉన్నందున ఆవ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని, అతనిపై కఠినమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయాలని. మెదక్ బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఆఫీస్. డాక్టర్ షఫీ మాట్లాడుతూ. ఇలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడ జరగకుండా ఉండాలంటే. సమాజంలో శాంతి భద్రతలను, హిందూ-ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని. , వెంటనే అతనిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోని అరెస్టు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో:-బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఆఫీస్ మోల్ సబ్ డాక్టర్ సుఫి అతిక్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ .**

మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని , కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మండల నాయకులకు పెండ్లికి ఆహ్వానించిన మంత్రి దామోదర

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహోదరుని కుమార్తె వివాహానికి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని శనివారం నాడు మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెండ్లి పత్రికను ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా ధర్మపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,ప్రవీణ్ గార్లను ఆహ్వానం పలికాడు. ఈయొక్క కార్యక్రమంలో దర్మాపూర్ గ్రామస్తులు అయిన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శాంతకుమార్,నాయకులు ఖాజమీయ, చాన్ సాబ్, నజిమ్,గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఈ నెల 20 న దుబ్బాకలో

# బీసీల సింహ గర్జన..

**బి సి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి..**
**తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బి సి నాయకుల డిమాండ్..**




**దుబ్బాక మేజర్ న్యూస్:**
స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ తో ఈ నెల 20 న ఉదయం 10 గంటలకు స్థానిక కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో భారీ సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన బీసీ నాయకులు అందరు హాజరై సభను విజయవంతం చేయాలని బీసీ నాయకులు కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ మాట తప్పి బిజెపిపై భారం వేస్తూ మడమతిప్పి బీసీలను అన్యాయం చేయాలని చూస్తున్న ఈ తరుణంలో బిజెపి కూడా మేము బీసీ వాదానికి కట్టుబడి ఉంటామని చెప్పి ముస్లిం రిజర్వేషన్ల పేరుతోటి బీసీ రిజర్వేషన్లను అనగదొక్కాలని చూస్తున్న నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గం లోని బీసీ లందరు ఏకమై పోరాటం దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమాల గడ్డ అయినటువంటి దుబ్బాక నుండే మరొక ఉద్యమం కూడా ప్రారంభమవుతుందని తెలిపారు. కేంద్రం లో బిజెపి పేరు చెప్పి లేదా కోర్టులు కేసుల పేరు చెప్పి రేవంత్ సర్కార్ రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా పార్టీ తరపున ఇస్తామని తప్పించుకుంటే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని బీసీ నాయకులు హెచ్చరి ంచారు. బాధ్యతా యుతంగా కేంద్ర లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి కాంగ్రెస్ సర్కారు లకు బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఏ పరిస్థితుల్లో కారణాలు చెప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లతో మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేయాలని ఈ సందర్భంగా బీసీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ బిజెపి లను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండలాల బిసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## "రాజుగాణి సవాల్" సినిమాను వీక్షించి, చిత్ర బృందానికి అభినందనలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రాపురం మేజర్ న్యూస్**
పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏషియన్ జ్యోతి సినిమా థియేటర్‌లో "రాజుగాణి సవాల్" సినిమాను వీక్షించారు. ఈ చిత్రానికి కథానాయకుడు, నిర్మాత, దర్శకుడు అయిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ రవీందర్ గారిని కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. భావప్రధమైన కథ, సుందరమైన చిత్రీకరణ, హృదయానికి హత్తుకునే సందేశంతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని ప్రశంసించారు. అలాగే, స్థానిక ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి సినిమాలు మరింత ముందుకు రావాలి అని అభిప్రాయ పడ్డారు. రవీందర్ భవిష్యత్తులో మరెన్నో మంచి సినిమాలు చేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా యజ్ఞోపవీత (గాయత్రి ధారణ) మహోత్సవం

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
కౌడిపల్లి మండల కేంద్రం లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజరాల పున్నమ్మ సందర్భంగా శనివారం యజ్ఞోపవీతం (జంధ్యాధారణ) మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిస్కె నర్సింలు ఆధ్వర్యంలో పద్మశాలీలు కౌడిపల్లిలోని పద్మశాలి సంఘం భక్త మార్కండేయ మహర్షి, మహేశ్వరాలయం ఆలయ నిర్మాణ స్థలం వద్ద మార్కండేయ మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యాలు) ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సగ్గం భీమేష్, పద్మ సత్యనారాయణ, పోల శేఖర్, పోల నవీన్, కోమటిసాలే శ్రీనివాస్, పిస్కె శ్రీనివాస్, ఆరగొండ నర్సింలు, శ్రీను, రవి, కృష్ణ, పొన్న వెంకటేశం, వీరేశం, నరేందర్, తిరుపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## నందినగర్‌లో కేటీఆర్ గారికి రాఖీ కట్టిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



నిన్న సాయంత్రం నందినగర్‌లో మాజీ మంత్రివర్యులు, బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు సాంప్రదాయ పద్ధతిలో రాఖీ కట్టారు. అనంతరం రాఖీ పౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోదరసోదరీమణుల మధ్య అనుబంధం మరింత బలపడాలని, సమాజంలో స్నేహభావం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో యంగపవిత దారణలో పాల్గొన్న..

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక.**

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ శివ మార్కండేయ స్వామి వారి ఆలయంలో యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు జిందం గాలయ్య ఉపాధ్యక్షుడు గూడూరి ఎల్లప్ప ప్రధాన కార్యదర్శి బింగి రమేష్ సహాయ కార్యదర్శి సామలేటి అర్జున్ కోశాధికారి కారంపూరి గురుచరణ్ యువజన సంఘం అధ్యక్షుడు చేగూరి నరేష్ పద్మశ్రీ అన్నపూర్ణ సేవాసమితి ప్రధాన కార్యదర్శి మంతూరి చంద్రశేఖర్ గాజుల భాస్కర్ చాట్ల శ్రీనివాస్ బొద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బి ఏం ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్......రాజా వెంకట్ రెడ్డి....**
**ఉచిత హాస్టల్, స్టైఫండ్ తో కూడిన 60 రోజుల శిక్షణ**
**- మంచి వేతనంతో ఉద్యోగం**

**సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్**
ఇంటర్మీడియట్ పూర్తైన , విద్యార్థులకు గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ , స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొప్ప అవకాశం కలిపిస్తున్నట్లు బి ఎం ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజా వెంకట్ రెడ్డి శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన, డిగ్రీ మధ్యలో ఆపిన విద్యార్థులకు 60 రోజుల పాటు శిక్షణ అందించి మంచి వేతనంతో కూడిన ఉద్యోగం పొందే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కాలంలో రూ 5000 స్టైఫండ్ ఉచిత భోజనం హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 10 న స్థానిక బిఎంఆర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పెద్దఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# హానికర కర్మ గారాల కమిటీ సభ్యులతో కలిసి సమావేశం

## కర్మ గారాల ఉప ప్రధాన అధికారి లక్ష్మీకుమారి.



**మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి...**
.ఈనెల 12వ తేదీన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ అధ్యక్షతన మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని హానికర కర్మ గారాల కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు కర్మ గారాల ఉప ప్రధాన అధికారి లక్ష్మీకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా కర్మాగారాల కమిటీ సభ్యులతో సమావేశం వివరాల గురించి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ జీవో 331 ప్రకారం, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈనెల 12న నిర్వహించే ఇట్టి సమావేశానికి కమిటీ సభ్యులు: డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్-మెదక్, నిజామాబాద్ మరియు కరీంనగర్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్- మెదక్.జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం ,డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ మెదక్ జిల్లా పర్యావరణ ఇంజినీర్ జిల్లా ఫైర్ ఆఫీసర్/ ఏడిఎఫ్ ఓ / అగ్నిమాపక శాఖ ఈ కమిటీకి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్లు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు.అన్ని హానికర పరిశ్రమలకు సంబంధిత చెక్లిస్ట్ పంపించబడిందన్నారు. ప్రతి ఫ్యాక్టరీ ఆక్రమణదారు (అధికార ప్రతినిధి) చెక్లిస్ట్లు కమిటీకి సమర్పించబడ్డాయి.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి అన్ని హానికర పరిశ్రమల ఆక్రమ దారులు హాజరు కావాల్సిందిగా హాజరు కావాలన్నారు.

## కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

# సాధించేలా తీర్చిదిద్దాలి.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**

**టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**
...ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని , కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

**పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రక్షలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు స్వయంసేవకులు ఒకరికి ఒకరు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్ష అంటూ రాఖీలను కట్టుకున్నారు . గృహాలలో అన్న తమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టడంతోపాటు మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్.. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుకూరి రవీందర్.. ఆర్ఎస్ఎస్.. శిశు మందిర్ ప్రబంధ కార్యని బాధ్యులు పున్నయ్య. శ్రావణ్ కుమార్. మోహన్ లాల్. రవి వర్మ. జైహింద్ రెడ్డి. సీతారామారావు. సతీష్ గౌడ్ వీరప్ప.. మధు. మల్లేశం. ఆనంద్. లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండుగ సందడి



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**
సోదర సోదరీమణుల బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింత ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సోదరి రాఖీ కట్టి ఆయన్ను ఆశీర్వదించింది. చింత ప్రభాకర్‌తో పాటు చింత సాయినాథ్ కూడా తన చెల్లితో రాఖీ కట్టించుకున్నారు. కుటుంబసభ్యుల మధ్య ఉత్సాహంగా రాఖీ వేడుకలు జరగగా, అనుబంధాల సౌందర్యం ప్రతిఫలించింది.రాఖీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోదర%-%సోదరీమణుల బంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## నూతన జంజీరాల ధారణ మహోత్సవం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

రక్షాబంధన్ సందర్భంగా శనివారం నాడు లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞోపవిత ధారణ ఆలయ మందిరం పంతులు చంద్ర శేఖర్ వేదమంత్రాలచే జంజీరాలను వేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షాబంధన్ సందర్భంగా లోపలి కోట కుల బాంధవులు నూతన జంజీరాలను ధరించుకోవడం జరిగిందన్నారు. యజ్ఞోపవీత ధారణ ప్రతి రక్షాబంధన్ రోజున ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, పోల పెద్ద సిద్ధిరాములు, గాజుల అశోక్, మునిపల్లి మధు,పద్మ గణేష్ ,పద్మ మల్లేశం, పోల సురేష్, మినుపూరి లింగం, మిను పూరి శ్రీకాంత్, పోల సంగమేశ్వర్,పోల విజయ్, పోల నరేష్, తుల్జారాం లోపలి కోట కుల బాంధవులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్ :



**కొల్చారం మేజర్ న్యూస్ సూర**

కొల్చారం మండల గ్రామాల వ్యాప్తంగా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకున్నారు రాఖీఅంటే రక్షా బంధన్, ఇది సోదరులు మరియు సోదరీమణుల మధ్య అనుబంధంగా జరుపుకునే ఒక పండుగ. ఈ పండగ రోజున, సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి, అతని క్షేమం కోసం ప్రార్థిస్తుంది, మరియు సోదరుడు తన సోదరిని జీవితాంతం రక్షిస్తానని వాగ్దానం చేస్తాడు. రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు . ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా కొల్చారం మండల గ్రామాల వ్యాప్తంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఆడపడుచులు తన సోదరులకు రాఖీ కట్టి సంబరాలు చేసుకున్నారు.

## నూతన యజ్ఞోపవీత దారణ కార్యక్రమం

**పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్**




పెద్దశంకరంపేట పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ ఆలయంలో శనివారం యజ్ఞోపవిత కార్యక్రమం నిర్వహించారు. వేదబ్రాహ్మణ పండితుల మంత్రోశ్చరణలతో జంజాల పూర్ణిమ సందర్భంగా పద్మశాలీలు నూతన యజ్ఞోపవీత (జంజం)కు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మెడలో ధరించారు. అంతకు ముందు మార్కండేయ ఆలయంలో శివలింగానికి, మార్కండేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అందరూ సామూహికంగా గాయత్రీ ధారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, తదితరులున్నారు.

## ఆత్మీయతకు ప్రతిబింబం... రక్షాబంధన్

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

ప్రతి ఇంటఅనురాగానికి ప్రతీకకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను పెద్దశంకరంపేట మండలంలో శని వారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా ఆడపడచులు తమ పుట్టింటిలకు వెళ్లి అన్నయ్యలకు చెల్లెల్లు... తమ్ముళ్లకు చెల్లెల్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు. మహిళలు కుటుంబసభ్యులతో నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

## వారంలోపు వివరాలు పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశం




**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....**

రాష్ట్రంలోని గ్రామపంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కలెక్టరేట్లు, పార్కింగ్ ప్రాంతాలు, క్యాంటీన్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలు సేకరించి వారం లోపు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల, రోడ్లు-భవనాల శాఖల పరిధిలోని ఖాళీ స్థలాల వివరాలు కూడా సమర్పించాలనిసూచించారు. కలెక్టరేట్లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో నిర్మించబడినందున, అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుండి పంపిస్తామని, కలెక్టరేట్ల వద్ద ఉన్న మెరుగైన డిజైన్లు కూడా పంపవచ్చని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల భూముల్లో 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకం ద్వారా ఉచిత సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, కలెక్టర్లు ఎటువంటి అలసత్వం లేకుండా నిర్ణీత గడువులో వివరాలు పంపాలని ఆదేశించారు. సందేహాలుంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ , సీఎండీలు, రెడ్ కోవిసి %డ% ఎండి లను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరి

## పోలీస్ కమీషనర్.... అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 11 న ఉదయం 6:00 నుండి ఈ నెల 26 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమీషనర్ అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు పోలీస్ అధికారుల అనుమతి లేకుండా నిర్వహించకూడదన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# ఔషధ అభివృద్ధిలో నాణ్యత, భద్రత, సమర్థత ముఖ్యం

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

ఔషధ అభివృద్ధిలో నాణ్యత, భద్రత, సమర్థత చాలా ముఖ్యమని, ఇవి అత్యంత కీలకమైన అంశాలని డైసెల్ చిరల్ టెక్నాలజీస్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ఎం.వీ. నరేంద్ర కుమార్ తళ్లూరి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'చిరల్ ఇంప్యూరిటీస్ సెపరేషన్స్, ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్: ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో ఖచ్చితత్వం కోసం అభివృద్ధి చెందుతున్న సాధనాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఔషధ అభివృద్ధిలో నాణ్యత మార్గదర్శకాలు, ఫార్మకోపోయియల్ ప్రమాణాలు, నియంత్రణ అంశాలు, మలినాల మూలం, లక్షణం, క్రోమాటోగ్రాఫిక్ వర్గాలు, విశ్లేషణాత్మకత-ముందస్తు జాగ్రత్తలు, చిరల్ స్టేషనరీ దశల రకాలు, చిరల్ గుర్తింపు విధానాలు, కొత్త తరం స్థిరీకరించిన చిరల్ సెలెక్టర్లతో సహా విస్తృత శ్రేణి అంశాలను డాక్టర్ నరేంద్ర కుమార్ చర్చించారు. చిరల్ క్రోమాటోగ్రఫీలో ఎలుషన్ మోడ్లు, చిరల్ స్టేషనరీ దశల్లో పురోగతి, పద్ధతి అభివృద్ధి వ్యూహాలు, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ, డిజైన్ ద్వారా నాణ్యత లక్ష్యాలను కూడా ఆయన వివరించారు. విద్యార్థులతో ముఖాముఖితో అనంతరం ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ తళ్లూరి విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గటడి శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు.



## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు



**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య.**

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ శివారులో గల ఏడుపాయలకు వెళ్ళు సెకండ్ బ్రిడ్జి సమీపంలోని అంకుశం గెస్ట్ హౌస్ రూమ్ నెంబర్ 3 లో పేకాటఆడుతున్నారని సమాచారం మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మైనుద్దీన్ వారి సిబ్బంది వెళ్లి దాడి చేయగా ఐదు మంది వ్యక్తులు పట్టుబడ్డారు 1. గుండు మాణిక్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వ 39 సంవత్సరాలు కులం రెడ్డి మూర్తి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం విలేజ్ శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 2. ఏనుగు గోవర్ధన్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి 30 సంవత్సరాలు కులం రెడ్డి వృత్తి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 3. మాచన్న గారి నరేందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి వయసు 33 సంవత్సరాలు కులం రెడ్డి మృతి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 4. రుద్రారం రవీందర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వయసు 30ని సంవత్సరాలు కులం రెడ్డి గ్రామం వ్యవసాయం గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 5. కాడి గారి రాజశేఖర్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి వయసు 41 సంవత్సరంలో కులం రెడ్డి మృతి వ్యవసాయం గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా వ్యక్తులు మూడు ముక్కల పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోగా వారి వద్ద నుండి 29.370 రూపాయలు మరియు ఐదు సెల్ ఫోన్లు మరియు ఇన్నోవా కృష్ట కారును స్వాధీనం చేసుకున్న కొల్చారం పోలీసులు పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు.

## మాజీ మంత్రికి రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి

**మునిపల్లి సూర్య మెజార్ న్యూస్**



: మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు రాఖీ పండగ సందర్భంగా మునిపల్లి మాజీ జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి హరీష్ రావు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, బొడ్మట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు తదితరులు ఉన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు తప్పవు

### -మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

**రేగోడు మేజర్ న్యూస్:**



మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం రేగోడు పోలీస్ స్టేషన్ ను మెదక్ డిఎస్పి అకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నంబర్ ప్లేట్స్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్క వాహనదారుడు తగు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మీడియా వృత్తిలో లేని వారు తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య ,ఏఎస్ఐలు శంకర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి గురవుతున్న అడవి సంపద

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య......**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో దోపిడికి గురవుతున్న అడవి సంపద విచ్చలవిడిగా చెట్ల నరికి సొమ్ము చేసుకుంటున్న వైనం పట్టి పట్టనట్లు అధికారులు బి ఆర్ఎస్ గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చెట్ల పెంపకం చేపట్టారు ఇప్పుడు ఇష్టం తీరిగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నా వైనం అడవిలోకి వెళ్లకుండా ఎన్నో చర్యలు చేపట్టిన అడవికి రక్షణ కరువైంది ప్రకృతి పట్ల తగు చర్యలు తీసుకొని అడవి సంపద కాపాడే బాధ్యత అందరిపై ఉంది అధికారులు ఇటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తీసుకోవాలి.





## సోదరుడికి రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ రక్షాబంధన్ సందర్భంగా సోదరుడైన గందిగే రాజుకు రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు అతి పెద్ద పండుగని రక్త బంధాన్ని ఒకే చోటికి కలిపి అనురాగాల ఆప్యాయతల తో కలిపి చేసుకునేదే రక్షాబంధన్ అని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.



## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాలలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు రాఖీ పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్న, తమ్ముళ్లకు, అక్కచెల్లెలు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దూర ప్రాంతాల నుండి ప్రజలు బంధువులు గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.